# Call on Prime Minister by the Rt Hon Alok Sharma MP, COP26 President-designate

February 16, 2021

## ప్రధాన మంత్రితో సమావేశమైన ఎంపీ, సీఓపీ26 కాబోయే అధ్యక్షుడు రైట్ హానరబుల్ అలోక్ శర్మ

ఫిబ్రవరి 16, 2021

26వ యూఎన్ క్లైమేట్ చేంజ్ కాన్ఫరెన్స్ ఆఫ్ ద పార్టీస్ (సీఓపీ26) కాబోయే అధ్యక్షుడు (ప్రెసిడెంట్ డిజిగ్నేట్), ఎంపీ రైట్ హానరబుల్ అలోక్ శర్మ నేడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. వాతావరణ మార్పులపై ఐక్య రాజ్యసమితి కార్యాచరణ ఒప్పందం(యూఎన్ఎఫ్‌సీసీసీ)కు సంబంధించిన నిర్ణయాత్మక విభాగంగా సీఓపీ2ని వ్యవహరిస్తారు. దీని 26వ విడత సమవేశానికి గ్లాస్గోలో 2021 నవంబర్‌లో యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ఆతిథ్యం ఇవ్వనుంది.

సీఓపీ26 సన్నాహాల్లో భాగంగా వాతావరణ మార్పులకు సంబంధించిన అంశాలపై భారత్-యూకే భాగస్వామ్యంపై ప్రధాన మంత్రి మరియు శ్రీ అలోక్ శర్మ చర్చలు జరిపారు. పారిస్ ఒప్పందం విషయంలో భారత్ నిబద్ధతను ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు అలాగే సీఓపీ26లో విజయవంతమైన పరిష్కార మార్గాల కోసం నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. 2020 డిసెంబర్‌లో జరిగిన వాతావరణ ఆశయాల సదస్సులో ప్రధాన మంత్రి ప్రసంగాన్ని శ్రీ శర్మ హృదయపూర్వకంగా గుర్తుచేసుకున్నారు.

భారత్-యూకే సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధాన మంత్రి శ్రీ బోరిస్ జాన్సన్‌తో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నట్లు కూడా ప్రధాన మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 16, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.